# గుప్పెడు ఆనందం 'శ్రావణి'

**మోహన్‌కి చాలా చిరాగ్గావుంది.**

**రైలు చేరాల్సిన టైముకన్నా అరగంట ఆలస్యంగా చేరింది విజయవాడ. అది పూర్తిగా స్పీడయినా తగ్గకుండానే ప్లాట్‌ఫాం మీదకు గెంతాడు. అంతే వేగంగా గేట్లో టిక్కెట్టిచ్చి స్టేషన్లోంచి బయటకు వచ్చాడు. ఆటో కుదుర్చుకున్నాడు.**

అత్రంగా జేబులోంచి సిగరెట్ ప్యాకెట్ తీసి ఒకటి నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల గీశాడు. అది వెలిగీవెలగకుండానే ఆరిపోయింది-

"ఓసారి ఆటో ఆపవయ్యా!" అన్నాడు.

ఆటోవాడు వెనక్కి తిరిగిచూసి స్లో చేశాడు.

మోహన్ సిగరెట్ వెలిగించుకొని గుండెల్నిండా పీల్చి త న్మయంగా కళ్లు మూసుకుని. 'పోనీయ్!' అన్నాడు.

తెలతెలవారుతోంది.

తూరుపు వేపు తెలివెలుగులు ఉదయిస్తున్నాయి.

నగరం ఆవులిస్తూ నిద్రలేస్తూంది.

మోహన్ కోరిక నిద్రపోయి పది రోజులవుతోంది.

రైలు విజయవాడ చేరుతోంటే ఆవులించింది. ఆటోలో నిద్ర లేచింది.

'ఎప్పుడెప్పుడు యిల్లు చేరుకుంటానా?' అనుకుంటున్నాడు.

'రాదేం? ఇంకా ఇల్లు రాదేం?' మోహన్ మనసులాగా ఆ టో పరుగెత్తడంలేదు.

"ఏమయ్యా, ఆటో కొంచెం స్పీడుగా పోనీలేవా?" అనడి గాడు.

ఆటో అతను మళ్లీ ఓసారి వెనక్కి మోహన్‌కేసి చూసి నెమ్మదిగా నవ్వి, "మీరు ఊరెళ్లి చాలా రోజులయ్యిందా సా ర్?" అని అన్నాడు.

మోహన్‌కి అర్థంకాలేదు. "స్పీడుగా వెళ్లమంటే ఏదో అ డుగుతావేం?" అని విసుక్కున్నాడు.

ఆటో కొంచెం స్లో చేసి డ్రైవర్ వెనక్కి తిరిగాడు.

"నాకు కూడా అప్పుడప్పుడు ఊళ్లు తిరిగొచ్చినప్పుడల్లా యింటికి తొందరగా చేరుకోవాలనే వుంటుందండీ" అని, ఆ మాట మోహన్‌కి అర్థమయ్యేలోగా స్పీడెక్కించాడు.

మోహన్‌కి సిగ్గనిపించింది.

* * *

ఆటోవాడికి డబ్బిచ్చి సూట్ కేసు అందుకున్నాడు.

"బెస్టాఫ్ ది లైఫ్ సర్" అంటూ ఆటోడ్రైవర్ వెళ్లిపోయాడు.

మోహన్ క్షణంపాటు తెల్లబోయాడు.

'బెస్ట్ ఆఫ్ ది లైఫ్అన్నాడా? వైఫ్ అన్నాడా?' తట్టలేదు.

'ఏదయినా వాడన్నమాటలకి అర్థం-'పరమానందమే గా!' అనుకుని, హుషారుగా గేటు తీసి కాల్‌బెల్ నొక్కాడు.

మళ్లీ నొక్కాడు.

రెండు నిమిషాల తర్వాత తలుపు తెరుచుకుంది.

గుమ్మంలో సరోజ నిలబడింది.

ఎప్పుడు తను ఊరెళ్లి తిరిగొచ్చినా, గుమ్మంలో పూర్తిగా నిలువెల్లా విచ్చుకున్న పువ్వులా నిలబడేది! ఇవాళేమిటీ వడలి వాడిపోయినట్టు...

మోహన్‌కి అర్థమయ్యింది.

"ఏమిటే-కొంపతీసి నువు యింట్లోకి రాకూడదా ఏమి టి?" అనడిగేడు మోహన్.

సరోజ జాలిగా చూసింది మోహన్ వేపు. తరువాత నెమ్మ దిగా "అవునండీ! ముందు మీరు లోపలికి రండి!" అంది.

"సర్లే-ఇంతకీ స్నానమెప్పుడూ?" అనడిగేడు.

"ఇంకా రెండ్రోజులకి" అంది సరోజ.

"ఇంకా రెండ్రోజులా?" అన్నాడు మోహన్.

"పది రోజులయ్యింది మీరు ఢిల్లీ వెళ్లి. మరో రెండ్రోజులు ఢిల్లీలోనే వున్నాననుకోలేరా?" అంది సరోజ ముసిముసిగా న వ్వుతూ.

"అనుకోలేను!" అంటూ మోహన్ విసురుగా సూటుకేసుతో లోపలికి నడిచేడు.

సరోజకి నిజంగా నవ్వొచ్చింది. వీధి తలుపు వేసి లోపలికి నడిచింది.

ఆ రెండు రోజులూ మోహన్ అవస్థ అవస్థ కాదు. పగలు ఆఫీసుకి వెళ్లినా, పనిచేస్తున్నా సరోజ గుర్తొస్తోంది. ఆమె అం దాలు కళ్లల్లో కవ్విస్తున్నాయి.

'అసలు ఓచూపు చూసేస్తే తప్పేమిటి? అలాటిదేమీ ప్రమాదం లేదని డాక్టర్లు చెబుతూనే వున్నారుకదా!' అనీ ఆ లోచన వచ్చింది. ఓ రాత్రి మంచం మీదనుంచి ముందు గదిలో చాపమీదకి ట్రాన్స్‌ఫరైపోదామని లేచాడు కూడాను. బెడ్ లైట్ వెలుగులో గోడమీదున్న ఏడుకొండలవాడి నామాలు తెల్లగా, మధ్యలో ఎర్రగా మెరిశాయి. భయపడిపో యాడు. పొద్దున్నే లేచీలేవగానే ఆ నామాలకు దణ్ణం పెట్టుకొనే కదా సరోజ ముఖమైనా చూసేది! వెంకన్నబాబు నవ్వు తనని



వెక్కి రిస్తున్నట్టుంది. 'ఛీ! ఇంత బలహీనుడా తను' అని మూడంకె వేసి పడుకున్నా నిద్ర పట్టదే! మనసు గోల మానదే! సరోజ హాయిగా ముందు గదిలో నిద్రపోతోంది. ఒక చేయి ముఖం మీదకి మడిచింది. రెండో చేయి బంగారంలాంటి పొట్టమీద వుంది. ఒక కాలు మడిచి మరో కాలు చాచి, ఆ కాలిమీది చీర మోకాలుదాకా పోయి... 'ఓయమ్మోయ్! బ్రహ్మదేవుడా! ఎలా చేశావయ్యా ఆడదాన్ని! మరి మగసన్నాసిని ఇలా చేశావెందు కయ్యా మగడా!' అని తిట్టుకుంటూ ఎప్పటికో నిద్రలోకి ఒదిగి పోయాడు. అలాగే ఆ మరునాడూను!

మూడోరోజు ఎప్పుడు స్నానం చేసిందో ఏమో, నిద్ర లేచేసరికి వంటింటిలోనుంచి కాఫీ ఘుమఘుమలు. ఒక్క ఉరుకున వచ్చి పడ్డాడు.

అలాగే ఆమెను వాటేసుకున్నాడు.

"ఛీ! పాచిమొహం!" అంది కౌగిలిలో ఒదిగిపోతూనే. ఆమెని వదిలేసి ఫోన్ దగ్గరికి పరుగుతీశాడు.

"సర్! ఇవాళ ఆఫీసుకి రాలేను. ఒళ్లంతా కాలిపోతోంది. తగ్గితే రేపు రావడానికి ట్రై చేస్తా" అంటూ పెట్టేసి "ఎంత మధుర మీ నిరీక్షణ" అంటూ బాత్రూములోకి దూరాడు. సరో జ "వంటపనికి గుడ్‌బై, ఇవాళ హోటలే" అంటూ విందుకు సిద్ధమైంది.

Ⓟ

